# విశ్వ ప్రయత్నం



## మధుబాబు

# విశ్వ ప్రయత్నం

రచన:

మధుబాబు

*Viswa Prayatnam*

*(Direct Novel)*

*By*

*Madhu Baabu*

*Edition:*

*December 2010*

*Price:*

*Rs.75.00*

*Cover Design:*

*N. V. Ramana*

*Published By:*

*Sri Srinivasa Publications*

*4/4 Line , A.T. Agraharam , Guntur 522004.*

*Phone No: 0863-2357945*

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced , stored in a retrieval system or transmitted in any form or by any means electronic , mechanical , photocopying , recording or otherwise , without the prior written permission of the author. Violators risk criminal prosecution , imprisonment and or severe penalties.*

# విశ్వప్రయత్నం

ఉత్తరంగామెరిసింది ఛటేల్‌న ఓ పెద్ద మెరుపు.

కాకా హోటల్ బల్లమీద కూర్చున్న ఆ యువకుడు హేట్ పైకెత్తి ఓసారి అటు చూసాడు. పోటీపడి కమ్ముకొస్తున్నాయి అటుగా నల్లటి దట్టమైన మబ్బులు. అవి ఇక్కడికి చేరుకోడానికి ఇంకా అర్ధగంట సమయం పట్టొచ్చు. చేతిలో సగం తాగిన టీ గ్లాసును టేబిల్ మీద వదిలేస్తూ ఎదురుగా కనిపిస్తున్న మైదానం వంక చూసాడు.

సువిశాలమైన ఆ మైదానంలో క్రికెట్ ఆడుకొంటున్న పిల్లలు గోల గోలగా అరుస్తున్నారు. జరుగనున్న ఘోరాన్ని ముందే వూహించిందో ఏమిటోగాని మైదానాన్ని ఆనుకొనున్న ఆ విశాలమైన రోడ్డు నిర్మానుష్యంగా వుంది.

బద్ధకంగా ఒళ్ళు విరుచుకొంటూ నిలబడ్డాడు అతను. లేచి ఓసారి టైం చూశాడు. అది సాయంత్రం నాలుగు గంటల సమయం. జేబులోంచి టు రుపీస్ కాయిన్ తీసి కాకా హోటల్ యజమానివైపు విసిరి ఆ సమీపంలోని యస్.టి.డి. బూత్ వైపుఅడుగులేశాడతను.

కాయిన్ మిస్ గాకుండా కేచ్ పట్టిన కాకా హోటల్ ఓనర్ వెళుతున్న ఆ యువకుడ్నే ఆశ్చర్యంగా అలా చూస్తుండిపోయాడు.

అతడిలో ఏదో విశిష్టత.

చెప్ప వీలుకాని ప్రత్యేకత.

అతడి చూపుల్లో వేటకు బయలుదేరిన సింహపు వీక్షణం స్పష్టంగా కనబడుతోంది. నడకలో చిరుతపులి వేగం. టోటల్‌గా ఆకాశం విరిగి మీద పడినా లెక్కచేయని సాహసం అతడిలో చూడగలుగుతున్నాడు. అందుకే -

"హి ఈజ్ సంథింగ్ స్పెషల్" అనుకుంటూ వెనుతిరిగాడు కాకా హోటల్ ఓనర్.

అతగాడు వూహించిందాంట్లో -

అవగింజంత కూడా అబద్ధంలేదు.

ఖచ్చితంగా అతను సంథింగ్ స్పెషల్.

చూడ్డానికి ఆరడుగుల ఆజానుబాహుడు. వయసు ముప్పై మించదు. దబ్బపండు రంగులో మగాళ్ళకి అసూయ కలిగించే పర్సనాలిటీ. మగతనానికి మగతనం. అందానికి, హుందాకి గీటురాయి అతను. మగాడంటే ఇలా వుండాలి అని అమ్మాయిలు మురిసిపోయే చక్కని రూపం. నిత్య వ్యాయామంతో బలిష్టమైన శరీరం. కాని చూడ్డానికి నాజూగ్గా, అందంగా కన్పిస్తాడు. సింపుల్ గా పాంటు, షర్టు ధరించాడు. కాళ్ళకు ఆక్షన్ షూస్ వున్నాయి. సింపుల్ అండ్ సూపర్ పర్సనాలిటీ.

అతను యస్.టి.డి. బూత్ లో అడుగుపెట్టాడు. రిసీవర్ ఎత్తి ఒక నంబర్ కి డయల్ చేశాడు. అవతల ఎవరో లిఫ్ట్ చేశారు. అయినా పెదవి విప్పలేదతను. పది సెకన్ల తర్వాత -

"ఎవరు ?" అంటూ గరగరలాడిందో గొంతు అవతల.

"ఖాద్రితో మాట్లాడాలి" చెప్పాడు కూల్ గా.

"మాట్లాడు. నేను ఖాద్రినే."

"నువ్వు ఖాద్రి కాదని నాకు తెలుసు" యువకుడి గొంతు స్మూత్‌గా హెచ్చరించింది. ఆ హెచ్చరికలో ప్రమాదఘంటికలు మోగుతున్నాయి.

"ఓ పని చెయ్యి" తిరిగి తనే చెప్పాడు.

"ఖాద్రి ఎక్కడున్నా వెంటనే నా మెస్సేజి పాస్ చెయ్యి. అర్థమైందిగా విను. మీ చిరకాల ప్రత్యర్థి మన్సూర్ ఆలీ ప్రస్తుతం సీతానగరం మెయిన్ రోడ్ నానుకొనున్న మైదానంలో కొంతమంది రౌడీలతో తిరుగుతున్నాడు. వెంటనే వస్తే పనయిపోతుంది."

"ఎవర్నువ్వు ?"

"ఖాద్రితో చెప్పు. ఫోన్ చేసింది ఆర్. డి. ఎక్స్ అని."

"ఆర్.డి. ఎక్స్ ?"

బదులు చెప్పలేదతను.

క్రూరంగా నవ్వుకొంటూ లైన్‌కట్ చేశాడు.

మన్సూర్ ఆలీ గురించి విన్నాక ఆర్. డి.ఎక్స్. గురించి ఆలోచించాడు ఖాద్రి. సిటీలోని ఒక ఇన్ఫార్మర్ నిక్‌నేమ్ ఆ ఆర్.డి. ఎక్స్. కలుగులో ఎలకల్ని బయటకి రప్పించటంకోసం ప్రస్తుతం తను ఆ పేరు వాడుకొంటున్నాడు.

సరిగ్గా మూడు నిముషాలు వ్యవధి తీసుకుని మరో నంబర్ కి ఫోన్ చేశాడు. లిఫ్ట్ చేసినవాడు కీచుగొంతుతో చాలా నిర్లక్ష్యంగా "ఎవరు కావాలి ?" అనడిగాడు.

"నీ బాస్.... మాల్యాద్రితో మాట్లాడాలి" కూల్‌గా చెప్పాడు.

"బాస్ బిజీ. విషయం నాతో చెప్పు. ఇంతకీ నువ్వెవరు ?"

"ఎక్కువ మాట్లాడకు, అట్టే టైం లేదు. చెప్పింది విను. మీ చిరకాల ప్రత్యర్థి ఖాద్రి తన మనుషులతో బయల్దేరాడు. సీతానగరం మెయిన్ రోడ్ నానుకొని వుంది మైదానం. వాళ్ళంతా అక్కడికి వస్తున్నారు. తాడోపేడో తేల్చుకోవాలనుకుంటే మాల్యాద్రిని తన బలగంతో రమ్మను. ఇప్పుడే.... ఈ క్షణమే మీరంతా బయలుదేరి రావాలి. నా మాటగా మాల్యాద్రితో చెప్పు."

"ఇంతకీ నువ్వెవరు ?"

"ఆర్.డి.ఎక్స్. గురించి విన్నావా ?"

"ఆర్. డి.ఎక్స్ ?"

"బుర్ర చించుకోకు. అది నేనే."

చిన్నగా నవ్వుకుంటూ లైన్‌కట్ చేశాడు యువకుడు.

రెండు ఫోన్ కాల్స్ కి మూడు రూపాయలు ఇచ్చి బూత్ లోంచి బయటికొచ్చాడు. మహాసంగ్రామం ఆరంభం కాబోతోంది. సిటీలోని రెండు అతిపెద్ద ముఠాలకు ఆ మైదానం కొద్దిక్షణాల్లో రణరంగం కానుంది.

ఆకాశంవంక చూశాడు.

ఇప్పుడు ఆకాశంలో పూర్తిగా మబ్బులు కమ్మేశాయి. నల్లటి మబ్బులు, జివ్వున చలిగాలి. ఏ క్షణంలోనయినా వర్షం పడొచ్చు. మైదానంలో అంతవరకు కేకలు, అరుపులతో ఉత్సాహంగా క్రికెట్ ఆడుతున్న పిల్లలు చెదిరిపోనారంభించారు.

అతను తిరిగి కాకా హోటల్ వద్దకొచ్చి అదే బల్లమీదకూర్చున్నాడు. సిగరెట్ ముట్టించుకుని టీ ఆర్డర్ చేశాడు. ఓనరు తెచ్చిన పొగలు గక్కుతున్న టీ గ్లాసు అందుకుంటూ అతనివంక చూశాడు.

"ఇదే నువ్వు నాకిస్తున్న ఆఖరు టీ. ఈ టీ తాగి నేను వెళ్ళిపోయే లోపల ఇక్కడ చాలా దారుణాలు జరగొచ్చు. ఎలాగూ బేరం లేదు. వర్షం వేరే పడబోతోంది. సో..... నువ్వు హోటల్ కట్టేసి త్వరగా వెళ్ళిపోడం బెటర్. లేదంటే తర్వాత నువ్వూ వుండవు. నీ హోటలూ వుండదు. నా మాటమీద నమ్మకం వుంటే చెప్పింది చెయ్యి" టీ సిప్ చేస్తూనే వాడ్ని హెచ్చరించాడు. ఖాళీగ్లాసు వాడి చేతికిచ్చి టు రుపీస్ కాయిన్ అందించాడు.

"చెప్పింది అర్థమైందా ?" బల్లమీంచి లేస్తూ అడిగాడు.

"అర్థమైంది సాబ్! ఇప్పుడే హోటల్ బంద్ చేస్తాను" చెప్పాడు వాడు.

"త్వరగా చెయ్యి" అంటూ తిరిగి చూడకుండా రోడ్ మీదకు వచ్చేశాడు.

టపటప రాలిన రెండు వానచినుకులు అతడి ముఖాన్ని తాకాయి. టైం చూశాడు. నాలుగున్నర కావస్తోంది. రోడ్ వెంట వందగజాలు ముందుకెళ్ళి ఒక శాలివృక్షం వెనక్కి చేరుకున్నాడు. సిగరెట్ ఆఖరి దమ్ములాగి అవతల పారేస్తూ రోడ్ ఎగువకు దృష్టి సారించాడు.

అంతే -

అతడి కళ్ళు ఉత్సాహంగా మెరిశాయి.

కారణం -

అతడి అంచనా నూటికి నూరుశాతం నిజమైంది. ఖాద్రి తన బలగంతో వచ్చిపడుతున్నాడు. దుమ్ము తెరలు రేపుతూ దూసుకొస్తున్నాయి అరడజను వాహనాలు

అదే సమయంలో -

మైదానం అవతల స్ట్రెయిట్‌గావున్న మరో రోడ్‌లో మలుపు తిరిగి ఇటుగా దూసుకొస్తూ కన్పించాయి మరికొన్ని వాహనాలు. సందేహం లేదు. అవి మాల్యాద్రి వాహనాలు. ఇక్కడలేని తన శత్రువు మన్సూర్ ఆలీకోసం ఖాద్రీ వచ్చిపడుతున్నాడు. ఖాద్రి అంతు తేల్చుకోడానికి మాల్యాద్రి దూసుకొస్తున్నాడు. రెండు పొట్టేళ్ళని తను ఉసిగొలిపి పోరాటంలోకి దించాడు. దీనిక్కారణం పొట్టేళ్ళమధ్య నక్కలా నలిగిపోడానిక్కాదు. తన పని చక్కబెట్టుకుపోడానికి. జరగబోయే యుద్ధారంభం కోసం చెట్టు చాటునుంచి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాడా యువకుడు.

ఆదే సమయంలో_

సన్నటి తుంపరజల్లు కాస్తా చినుకులుగా మారి తడిపొడి చినుకులతో వానజల్లు ఆరంభించింది. చూస్తుండగానే ఖాద్రి వాహనాలు రాకెట్ వేగంతో దూసుకొచ్చి మైదానంలోకి ఎంటరయ్యాయి. మైదానం మధ్యకుపోయి దుమ్ముతెరలు రేపుతూ ఆగాయి. సుమారు నలభైమంది దుక్కల్లా బలిసిన గూండాలు కోతులదండులా వాహనాల్లోంచి బయటకు దూకారు.

అటుచూస్తే వాన ఇటుచూస్తే గూండాల రాకతో ఇంకా మిగిలివున్న కొద్దిమంది పిల్లలు తారెత్తి మైదానం వదిలి పరుగులుతీశారు.

ఖాద్రి మనుషులు ఉత్తినే రాలేదు. వాళ్ళచేతుల్లో ఇనుపరాడ్‌లు, వేటకత్తులు, బరిశెలు మొదలయిన మారణాయుధాలున్నాయి. చింపిరిజుత్తు , పిల్లిగడ్డంతో పైజామా, జుబ్బాధరించిన వ్యక్తిమీద పడింది చెట్టుచాటు యువకుడి దృష్టి.

వాడే ఖాద్రి.

మోస్ట్ డేంజరస్ కిల్లర్.

వాడ్ని బయటకు రప్పించటం కోసమే మూడురోజులుగా ఇక్కడ తిరుగుతూ వర్కవుట్ చేసింది. ఖాద్రితోపాటు అతడి మనుషులు కూడా మన్సూర్ ఆలీకోసం చుట్టూ చూస్తున్నారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గమనిస్తున్నారు. ఖాద్రి కొందర్ని రోడ్ అవతల కాకా హోటల్, యస్.టి.డి. బూత్, షోడా బంక్‌లున్న చోటకు తరిమాడు. వర్షానికి ఆలీతోబాటు మిగిలినవాళ్ళు అక్కడ తలదాచుకున్నారేమోనన్న అనుమానంతో.

ఇక్కడే ఖాద్రి చిన్న పొరబాటు చేశాడు. మన్సూర్ ఆలీమీద పగ తీర్చుకునే ఆవేశంలో పరిసరాల్ని విస్మరించాడు.

అది కొద్దిసేపట్లోనే-

తన కొంప మునచబోతుందన్న సంగతి ఆ క్షణంలో వాడికి తెలీదు. అందుకే మైదానం వెనకవైపుఎగువ రోడ్ నుంచి మాల్యాద్రి తన బలగంతో దిగుతున్నాడని ఎంతమాత్రం ఊహించలేకపోయాడు. అంతలో మైదానంలోకి ఎంటరవుతున్న వాహనాల్ని ఖాద్రి అనుచరుల్లో ఒకడు మాత్రం గమనించాడు. మరుక్షణం గొంతుచించుకుని అరిచాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=776**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**